WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

12-1-2025



## సంక్రాంతి శోభతో కళకళలాడినస్మార్ట్ కిడ్జ్ పాఠశాల

పాఠశాల ప్రాంగణంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సంబురాలు

హరిదాసు కీర్తనలు , గొబ్బెమ్మలు, రంగవల్లులతో కోలాహలం





## క్రికెట్ కబడ్డీ పోటీలు ప్రారంభించిన మల్లు నందిని విక్రమార్క

మండల పరిధిలోని ఆల్లపాడు గ్రామంలో 10 మండల స్థాయి కబడ్డీ క్రికెట్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి  మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.



# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి
- ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుంది
- ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

02

ఖమ్మం, మహా

పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగు తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.





## బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి సరైనది కాదు

**తాతా మధుసూదన్**





# సంక్రాంతి శోభతో కళకళలాడిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల





**ఖమ్మం అర్బన్, జనవరి 11,మహా:** సంక్రాంతి పర్వదిన శోభతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల శనివారం కళకళలాడింది. తెలుగు లోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. తెలుగుదనం , సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతి ని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను నవధాన్యాలతో , గౌరీ మాతతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిదాసు కీర్తనలు, డు డూ బసవన్నల ఆటపాటలతో , గాలిపటాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. భోగి పర్వదిన వేడుకలలో భోగి మంటలు వేసి భోగి కుండల్లో పొంగలి వండి అందరికీ పంచి చిన్నారులకు భోగి పండ్లు పోసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ధాన్య రాశులతో, పాడిపంటలతో కుటుంబ సభ్యులు సరదాగా సంబురంగా జరిపుతూ ఎడ్ల పందాలు, కోడిపందాలతో హుషారుగా నిర్వహించే సంక్రాంతి పర్వదిన సంబురాలు సన్నివేశాలు అందరినీ హూషారెత్తించాయి. రైతన్నలు జీవన నేస్తాలతో జరుపుకునే కనుమ పర్వదిన సంబురాలు అందరినీ  అబ్బురపరచాయి. పాఠశాల చిన్నారులు బొమ్మల కొలువు పెట్టి మూడు పర్వదినాల వేడుకలను సంబురాల సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాలలో  పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహం గా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాదికాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. మూడు పండుగలు కలిసిన పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు పల్లె, పట్టణం తారతమ్యం లేకుండా ఇంటింటా కోలాహలంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# క్రికెట్ కబడ్డీ పోటీలు ప్రారంభించిన మల్లు నందిని విక్రమార్క

**బోనకల్, జనవరి 11, మహా:** మండల పరిధిలోని ఆల్లపాడు గ్రామంలో 10 మండల స్థాయి కబడ్డీ క్రికెట్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి  మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. క్రికెట్ బ్యాట్ పట్టుకొని క్రీడాకారులతో సరదాగా అలరించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, నాయకుడు తూమాటి నవీన్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుంగ రాములు, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ తోట జనప్రియ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం



## బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి సరైనది కాదు

**ఖమ్మం సిటీ, జనవరి 11, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నట్లు ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు. విమర్శలు సహజమైన ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం దుర్మార్గమని, కాంగ్రెస్ విష సంస్కృతిని ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతో కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగడాన్ని తీవ్రంగా విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతమైన తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ హయాంలో అశాంతి, అలజడి నెలకొనిందని, దాడులు పునరావృతమైతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. "ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?" అని ప్రశ్నించిన తాతా మధుసూదన్, దాడిలో పాల్గొన్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఖమ్మం , జనవరి 11, మహా:** పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేం దుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేలు

భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు.



## సాయి మెరిట్ హైస్కూల్‌లో సంక్రాంతి

**ముదిగొండజనవరి 12 (మహా న్యూస్ ):** ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు విద్యార్థులకు పతంగి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలో అనంతరం జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో మెరిట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగని సంక్రాంతి పండుగ విశిష్టత గురించి తెలిపారు. మెరిట్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 2.5 లక్షల ఎల్వోసీ అందజేసిన మంత్రి పొంగులేటి



**పాలేరు, జనవరి11, మహా:** కూసు మంచి మండలం నేలపట్ల గ్రామా నికి చెందిన తాటికొండ రేణుక గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది. చికిత్స చేయించుకోవాడానికి భారీగా ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారు. ప్రతి రోజు కూలి పనులు చేసుకుని జీవనం సాగించే ఆ కుటుంబానికి రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వాళ్ళది. ఈమె కుటుంబ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయగా, వారు మంత్రి పొంగులేటి శ్రీనన్న దృష్టికి తీసుకేళ్ళారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణమే హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు రూ. 2. 50 లక్షల ఎల్వోసీ మంత్రి మంజూరు చేశారు. ఆమె ప్రస్తుతానికి హాస్పిటల్ లో కోలుకుంటుందన్నారు. ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లు నందిని విక్రమార్క

**బోనకల్, జనవరి 11, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శనివారం బోనకల్ మండలంలో పర్యటించారు. ముందుగా యూత్ కాంగ్రెస్ బోనకల్ మండల ఉపాధ్యక్షుడు దారెల్లి రాకేష్ సోదరుడు దారెల్లి రాజేష్,జయ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు హారతితో నందినమ్మకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వేజళ్ల స్థాయి, చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



**పాలేరు, జనవరి 11, మహా:** ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కూసుమంచి ఎస్ ఐ కిషోర్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం కూసుమంచి కేంద్రంలోని చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు ,గోపి, సురేష్ పలువురు ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
12-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు






# బాదుడు బరాబర్..!

## ప్రత్యేక బస్సుల పేరిట నిలువు దోపిడీ

**ఖమ్మం, జనవరి 11, మహా:** సంక్రాంతి పండగ అంటేనే కుటుంబ బంధాలు కలిసే పరవశం, గ్రామాల్లోని సంప్రదాయపు వేడుకలు, సొంతూళ్లకు వెళ్లే ఆత్మీయ ప్రయాణం. కానీ ఈసారి ఈ ప్రయాణం ఆనందం కాకుండా ప్రయాసగా మారుతోంది. పండుగ రద్దీని సమర్థవంతంగా నిర్వహించడంలో ఆర్టీసీ వైఫల్యం తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. బస్సుల కొరత, ప్రత్యేక చార్జీల పెంపు, నిర్లక్ష్య పరిపాలన పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సంక్రాంతి రద్దీకి తడబడుతున్న ఆర్టీసీ...

తెలుగు రాష్ట్రాల్లో ప్రజల పండుగ రద్దీకి ఆర్టీసీ అనుసరించాల్సిన వ్యూహాలు పూర్తిగా కూలిపోతున్నాయి. ఖమ్మం రీజియన్‌లోని ఏడు డిపోల్లో 519 బస్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వీటిలో 230 అద్దె బస్సులు కాగా, మిగతావి మాత్రమే ఆర్టీసీ స్వంత బస్సులు. పల్లె వెలుగు 177, ఎక్స్‌ప్రెస్ 178, సూపర్‌లగ్జరీ 82 బస్సులతో రద్దీని తట్టుకోవాలని ప్రయత్నిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికుల నిరాశను మరింత పెంచుతోంది. మహిలలకు ఉచిత ప్రయాణం అమలు చేసిన తర్వాత ఆర్టీసీ సేవలను వినియోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఖమ్మం జిల్లాలో ప్రతిరోజూ 2.25 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా, పండుగ సమయాల్లో ఈ సంఖ్య మరింతగా పెరుగుతుంది. అయినప్పటికీ, ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సు సర్వీసులను విస్తరించడంలో ఆర్టీసీ పూర్తిగా విఫలమైంది.

### గ్రామాల ప్రజలకు శాపంగా మారింది

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికీ అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేవు. తమ గ్రామాలకు బస్సులు నడపాలని ఏడాది కాలంగా ప్రజలు మొర పెట్టుకుంటున్నా, ఫలితం శూన్యంగా ఉంది. పండుగ సమయాల్లోనూ ఈ పరిస్థితి మారకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రజలు పండుగ వేళ తమ సొంత ఊళ్లకు వెళ్లే అవకాశాన్ని సులభతరం చేయాలని కోరుతున్నారు. ఉచిత ప్రయాణ పథకంతో పాటు, ప్రయాణికుల రద్దీని పరిగణనలోకి తీసుకుని కొత్త బస్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. బస్సుల సంఖ్య పెంచి, చార్జీల నియంత్రణపై దృష్టి సారించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది.

### పండుగ ఆనందం దోపిడీకి గురవుతుందా?

సంక్రాంతి పండుగ అనుభవం సాధారణ ప్రయాణికులకు భారంగా మారకూడదు. ప్రజల ఆవేదనకు ప్రభుత్వం వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రయాణ సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంతో వ్యవహరించిన ఆర్టీసీ యాజమాన్యానికి పండుగ సమయం పరీక్షగా మారింది.

### ప్రత్యేక బస్సుల పేరిట నిలువు దోపిడీ...

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు పేరుతో సాధారణ చార్జీల కంటే 50% నుండి 100% వరకు అదనపు ధరలను వసూలు చేస్తోంది. ప్రజల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచకుండా తీసుకుంటున్న ఈ నిర్ణయంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సంక్రాంతి ప్రత్యేక బస్సుల గణాంకాలు

**ఈసారి పండుగ రద్దీకి తగినట్లు సేవలను అందించడంలో ఆర్టీసీ కేవలం ప్రతిపాదనలకే పరిమితమైంది. ఈ నెల 10 నుండి 14 వరకు హైదరాబాదు నుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు 585 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రకటించారు. కానీ ఈ బస్సుల సంఖ్య రద్దీని తట్టుకునే స్థాయిలో లేదు. అదేవిధంగా ఈ నెల 15 నుండి 19 వరకు హైదరాబాద్‌కు 445 బస్సులు మాత్రమే నడుపుతున్నారు.**

---

## 19 జరిగే మహాసభలను విజయవంతం చేయండి

**ఖమ్మం అర్బన్ , జనవరి 11, మహా:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మంలో నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి రామయ్య మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు పెరుగుతున్న ధరలతో బతుకు బండి లాగుతున్నారని, ఎస్సీ, ఎస్టీ కార్మికులకు సరైన వేతనాలు అందకపోవడం, ప్రభుత్వంతో సమస్యలు ఉన్నాయని వివరించారు. ఎస్ఐ హాస్పిటల్స్ లో సరైన వైద్యం అందడం లేదని, ప్రభుత్వాన్ని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం టియుసిఐ ఏరియా కమిటీ కార్యదర్శి కే శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీ కార్మికుల పరిస్థితిని వివరించారు. మహబూబాబాద్ పట్టణంలో జనవరి 19న జరిగే మహాసభలు విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిన్నెర నారాయణ, యాకోబు, పాపారావు, దేవా, సంగమ్మ, యాదక్క, నాగేశ్వరరావు, దున్న గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## 300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి

**నేలకొండపల్లి, జనవరి 11 , మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు చేరాయి. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



మహా పత్రిక
ANN తెలుగు



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

- ఈనెల 26 నుంచి నాలుగు నూతన పథకాలు అమలు
- ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం
- ఉపాధి హామీ కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జనవరి -11, మహా:** అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మీయ భరోసా

భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.

### భూమిలేని కుటుం బాలను ఎంపిక

జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుం బాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## జిపిఎస్ వెహికల్ మానిటరింగ్ కంట్రోల్ రూమ్ పరిశీలన




**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 11, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిపిఎస్ ఆధారిత వెహికల్ మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల గమనాన్ని, వారి స్థానాలను మానిటరింగ్ చేసే విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా నిబంధనలకు లోబడి వాహనాల నిర్వహణ, సేవల సరఫరా ప్రగతిని సమీక్షించవచ్చునని అధికారులు తెలిపారు. నగరంలో శుభ్రతా పనులు, పారిశుధ్య సేవలు, తదితర కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చటంలో తాత్సారం తగదు: టీఎస్ యుటిఎఫ్

**బోనకల్, జనవరి 11, మహా:** కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీఎస్ యు టిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు కెజీబివి ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజన సమయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మరియు సమ్మె సందర్భంలో కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల కు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మరియు రాష్ట్ర మంత్రులు ఇచ్చిన ఆర్థికేతర హామీలను నెరవేరుస్తూ జీవోలు జారీ చేయాలని, మంత్రివర్గ ఉప సంఘం కూడా కేజీబీవీ ఎస్ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలపై చర్చించి త్వరగా నివేదిక ఇచ్చి కేజీబీవీ ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ,పేస్కేల్ వర్తింప చేయాలని నైట్ డ్యూటీలను తగ్గించాలని, కేర్ టేకర్స్ ను నియమిం చాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, కారుణ్య నియామకానికి అవకాశం ఇవ్వాలని, వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు.

## ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది



**బోనకల్, జనవరి 11, మహా:** బోనకల్ మండల కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,మాజీ వితనాభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముందుగా రావినూతల గ్రామానికి చెందిన నాగేంద్రబాబు ఇటీవలే మరణించగా వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 200,000/- లక్షల రూపాయల చెక్కును నామిని(సతీమణి) మౌనిక కు అందజేయడం జరిగింది.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ 6 అబద్దాలు ఆడి అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన అటువంటి రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా, రుణమాఫీ, కెసిఆర్ కిట్టు, కళ్యాణ్ లక్ష్మీ ,అనేక సంక్షేమ పథకాలను నిలిపివేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లు కొమ్మినేని ఉపేందర్,జక్రిపోతుల రవీందర్,పారా ప్రసాద్,మండల యూత్ నాయకులు మరిది వెంకన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## బౌద్ధక్షేత్రం ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**నేలకొండపల్లి, జనవరి 11 మహా:** దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం ను అదనపు కలెక్టర్ పి. శ్రీజ సందర్శించారు. శనివారం బౌద్ధక్షేత్రం ను సందర్శించి కలియతిరిగారు. క్షేత్రం యొక్క చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు.. నిర్మాణంలో ఉన్న విశ్రాంతి భవనం ను పరిశీలించారు. క్షేత్రం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. రూ.2.50 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేపట్టాలని సూచించారు. బౌద్ధక్షేత్రం అభివృద్ధి పై మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, మండల పంచాయతీ అధికారి సి. హెచ్. శివ తదితరులు పాల్గొన్నారు.







# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరం

## జిల్లా విద్య శాఖ అధికారి సోమ శేఖర శర్మ

**ఖమ్మం సిటి, జనవరి 11, మహా:** ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్య శాఖ అధికారి సోమ శేఖర శర్మ అన్నారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల 30వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు విద్యార్థులతో పాటు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారు పాఠశాల ఆవరణలో ఆహ్లాదంగా గడిపారు. కార్యక్రమానికి ముఖ్యతిధిగా హజరైన జిల్లా విద్య శాఖ అధికారి మాట్లాడుతూ......ఉత్తమ విద్య విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ మాట్లాడుతూ..విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమైయేలా వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కాంస్య విగ్రహావిష్కరణ



**నేలకొండపల్లి, జనవరి 11 మహా:** మండలం లోని చెరువుమాధారం సోసైటీ చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్ కాంస్య విగ్రహాం ను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి ఆవిష్కరించారు. మండలం లోని చెరువుమాధారం లో శనివారం జరిగిన శ్రీనివాస్ ప్రధమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సోసైటీ చైర్మన్ గా రైతులకు, గ్రామస్తులకు అనేక సేవలు చేసిన శ్రీనివాస్ ఆకాల మృతి బాధకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి సోసైటీ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, నాయకులు అనగాని నరసింహారావు, మరికంటి ధనలక్ష్మి, నంబూరి సత్యనారాయణ, భూక్యా సుధాకర్, గొలుసు రవి, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**పాలేరు, జనవరి 11, మహా:** ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కూసుమంచి ఎస్ ఐ కిషోర్ కుమార్ తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం కూసుమంచి కేంద్రంలోని చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని, జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని, మైనర్ లకు వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు ,గోపి, సురేష్ పలువురు ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్‌ను సద్వినియోగపరచుకోండి



**చర్ల,మహా:** ఆదిబడిగా పిలవబడే అంగన్వాడి సెంటర్ ను గ్రామస్తులు అందరూ సద్వినియోగపరుచుకోవాలని చర్ల సీఐ ఏ. రాజు వర్మ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రానికి నూతనంగా నిర్మించిన రేకుల షెడ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గర్భిణీలు, పిల్ల తల్లులు అంగనవాడి కేంద్రాన్ని ఉపయోగించుకొని న్యూట్రిషన్ ఐరన్, విటమిన్ వంటి మూలకాలను సమపాలలో అందించడానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి, దొడ్డి హరినాగ వర్మ, గ్రామ పెద్దలు రంగు ముత్తయ్య ,బండారి నరసయ్య, మీసాల మణికంఠ ,తాటి రామకృష్ణ , వీర మాధవి ,బయ్యా సునీత, ఇర్ప నాగరత్నం , సౌజన్య, కట్టం నాగమ్మ, బండారి నాగమణి, జంజిరాల కుమారి, అంగన్వాడీ టీచర్ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలకు రగ్గుల పంపిణీ

**చర్ల, మహా:** మండలంలోని తిమ్మిరిగూడెం గ్రామంలో చింతలచెర్వు వెంకటాద్రి, సివికె రావు మెమోరియల్ ట్రస్ట్ బాధ్యులు,హైకోర్టు న్యాయవాది సివి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు,రగ్గులు పిల్లలకు మిఠాయిలను పంపిణీ చేశారు. సుమారు రూ,20 వేలు విలువ చేసే సామాగ్రిని అందించారు. ఆ గ్రామంలో ఎటువంటి సమస్యలు అయినా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమలో చింతూరి వెంకట్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడికల లాలయ్య చీమలమర్రి మురళీ కృష్ణ, సాయిచరణ్ పాల్గొన్నారు.



# బీజాపూర్ జిల్లాలో పేలిన ఐఈడి

**చర్ల, మహా:** ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా మహదేవ్ ఘాట్ అటవీప్రాంతంలో భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ఐఈడి పేలిన ఘటనలో జార?ండ్ కు చెందిన జవాన్ రాకేష్ తీవ్రంగా గాయపడ్డారు.పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం జవాన్ ను విమానంలో రాయపూర్ కు తరలించారు.ఘటనను అదనపు పోలీస్ సూపరింటెండెంట్ చంద్రకాంత్ గవర్ణ ధృవీకరించారు. సంఘటనా స్థలంలో భద్రతా బలగాల గాలింపు కొనసాగుతున్నాయి.

## ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దడమే

# వనవాసీ లక్ష్యం




**చర్ల, మహా:** ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దాలన్నదే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని ప్రముఖ ప్రవచన కర్త, సీనియర్ జర్నలిస్ట్, రాకాలోకం అధినేత రాకా సుధాకర్ అన్నారు. శనివారం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం 12 వ వార్షికోత్సవ కార్యక్రమం కు సర్వజన వక్తగా హాజరయి ప్రసంగించారు. నక్షత్రాన్ని చూసి ఎప్పుడు వర్షిస్తుందో, నుదుటిని చూసి ఎదుటి వారి భవిష్యత్ చెప్పడం, ఏ ఆకు పసర మందు వాడితే జబ్బు నయవుతుందో వంటి వైద్యం, జ్ఞానం ఆదివాసీల సొంతమని అన్నారు. వారి దగ్గర ఉన్న ్ఞనాన్ని మనమంతా ఆచరించాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం లోనూ ఆదివాసీ నాయకులు కీలకపాత్ర పోషించి అశువులు బాసిన విషయాన్ని గుర్తుచేసారు. కాని కొన్ని స్వార్ద శక్తులు వారిని విభజించి పాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఇటువంటి కుట్రలను చేధించే పనిలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఆదివాసీలను ఉన్నతులుగా తీర్చిదిద్దే యత్నంలో ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని, పదికోట్ల వనవాసీల శక్తి సామర్ధ్యాలను పెంపొందింపచేయాలని కోరారు. వనవాసీ కళ్యాణ పరిషత్ దక్షణ క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ... దేశంలో ఆదివాసీల అభ్యున్నతి కొరకు 1952 సంవత్సరంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 246 ఆవాసాలను ఏర్పాటు చేసి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, ఇందులో 38 మంది బాలికల ఆవాసాలు ఉన్నట్లు తెలిపారు. ఈ విద్యాలయాలలో 9 వేల మందికి పైగా మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్ధులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యారులంతా క్రమశిక్షణ, దేశభక్తిలో ముందుంటారని వెల్లడించారు.అనంతరం సిఐ రాజువర్మ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా వ్యవహరించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. చదువుతోనే అబివృద్ది చెందుతారని, ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాలన్నారు. మారుమూల గ్రామాలు నేటికీ అభివృద్ధి జరగలేదని, జర్నలిస్ట్ లు, గ్రామ పెద్దలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి లో కీలకభూమిక పోషించాలన్నారు. వనవాసీ విద్యార్ధుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని, కార్పోరేట్ పాఠశాలలో సైతం ఇటువంటి క్రమశిక్షణ ఉండదని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్య దేశానికి ఎంతో ఉపయోగకరమని, ఇటువంటి విద్య వనవాసీ విద్యాలయంలో నేర్పటం అభినందనీయమన్నారు. విద్య ఎక్కడయినా దొరుకుతుందని కానీ సంస్కారంతో కూడిన విద్య అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరయిన గుంటూరు తులసీ సీడ్స్ జనరల్ మేనేజర్, వనవాసీ కళ్యాణ పరిషత్ కు రూ, 30 లక్షల విలువ చేసే స్దలం అందచేసిన జవ్వాది కోదండ రాంబాబు మాట్లాడుతూ... ఇక్కడి విద్యార్ధుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని అందుకే తనకు తోచిన సహాయం అందచేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు కూడా విద్య ఎంతో అవసరమని వారికి కూడా విద్య అందించే దిశగా సంస్దల ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్ధులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేసారు. కార్యక్రమంలో ఎస్ ఐ నర్సిరెడ్డి, ట్రైనీ ఎస్ ఐ విజయసింహారెడ్డి, వనవాసీ ప్రాంత సహ సంఘటనా మంత్రి షహమీర్ శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత నిలయాల సహ నిలయ ప్రముఖ్ ఆకారపు లక్ష్మణ్, ఏఎస్పి రాష్ట్ర మహిళా అద్యక్షురాలు కుంజా రమాదేవి, పూజారికాంకేర్ సర్పంచ్ మజ్జి శోభన, డాక్టర్ పాల్వంచ జగన్, అమ్మిన శ్రీనివాసరాజు, గొంది శోభన్, తాటి పాపారావు, పెద్దాడ ఆశాలత, మల్లాది సుబ్రహ్మణ్యం, కోరం సూర్యనారాయణ, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, గొంది ప్రసన్న, స్వరూప రాణి, రమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

